## హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కు అంతర్జాతీయ అవార్డు

- డ్రగ్స్ కట్టడిలో కీలకపాత్ర పోషించినందుకు ఈ అవార్డుకు ఎంపిక
- దుబాయ్‌లో జరగబోయే అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో అందుకోనున్న ఆనంద్
- ఈ అవార్డు కోసం మొత్తం 138 దేశాలు పోటీ పడటం విశేషం



**విశ్వంభర, హైదరాబాద్ :** హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ను అంతర్జాతీయ అవార్డు వరించింది. డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించినందుకు సీవీ ఆనంద్‌ను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. దుబాయ్‌లో జరగబోయే అంతర్జాతీయ పోలీస్ సమ్మిట్‌లో సీపీ ఎక్సలెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్స్ అవార్డును అందుకోనున్నారు. ఈ అవార్డు కోసం మొత్తం 138 దేశాలు పోటీ పడటం విశేషం.ఇదిలా ఉంటే సీవీ ఆనంద్ నగర సీపీగా వచ్చిన తరవాత డ్రగ్స్ కట్టడిలో కీలకంగా వ్యవహరించారు. డ్రగ్స్ సప్లై చేస్తున్న పబ్స్ పై ఉక్కుపాదం మోపారు. వరుస దాడులు చేస్తూ డ్రగ్స్ కట్టడికి కృషి చేశారు. దీంతో ప్రస్తుతం డ్రగ్స్ కేసులు చాలా వరకు తగ్గాయి. గంజాయిని నివారించడంలో కూడా సీపీ సఫలం అయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆయనను అవార్డుకు ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఇక గతంలో సీవీ ఆనంద్ అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ గా పనిచేశారు. సైబరాబాద్ కమిషనర్ గా కూడా విధులు నిర్వహించారు.

## ఆ మాటలు ఆవేదనగా భావించాలి

**విశ్వంభర, హైదరాబాద్:** ఉద్యోగ సంఘాల తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ మాట్లాడిన అంశంపై విమర్శలు రావడంతో మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. తమ ముఖ్యమంత్రి ముక్కుసూటిగా మాట్లాడారని, ఆయన మాటల్ని ఆవేదనగానే భావించాలని చెప్పారు. మీడియాతో మంత్రి శ్రీధర్‌బాబు వివిధ అంశాలపై మాట్లాడారు. ''బీజేపీ నాయకులు పదవి దిగిపోవాలని అంటున్నారు. పహల్గాం ఘటనకు బాధ్యత వహించి బీజేపీ నేతలే పదవి నుంచి తప్పుకోవాలి. ఉద్యోగుల డిమాండ్లు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం. హామీలు ఇచ్చేప్పుడే అన్ని అంచనాలు వేసుకొని ఇచ్చాం. ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ విషయంలో కక్ష సాధింపు లేదు. అధికారులు కొన్ని నియమ నిబంధనలు అనుసరించాల్సిందే. అందాల పోటీలకు, ఉద్యోగ సమస్యలకు లింక్ పెట్టొద్దు. రాష్ట్ర ప్రతిష్ఠతను ప్రపంచ స్థాయిలో పెంచేందుకే ఈ పోటీలు నిర్వహిస్తున్నాం'' అని అన్నారు.

## ఉగ్రదాడిపై సమాచారమున్నా.. ఎందుకు భద్రత కల్పించలేదు..?

**విశ్వంభర, నేషనల్ బ్యూరో :** పహల్గాం ఉగ్రదాడి వ్యవహారానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. పహల్గాంలో మరింత భద్రత ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు. 'సంవిధాన్ బచావో' పేరుతో రాంచీ వేదికగా నిర్వహించిన సభలో ఖర్గే ఈ విధంగా స్పందించారు. ''దేశంలో పరిస్థితుల గురించి మీ అందరికీ తెలుసు. పహల్గాం ఉగ్రదాడి ఘటనకు సంబంధించి నిఘా వైఫల్యం ఉందని ప్రభుత్వం అంగీకరించింది. ఇంటెలిజెన్స్‌ను పటిష్ఠ పరచుకుంటామని వాళ్లే చెప్పారు. దాడికి మూడు రోజుల ముందే నిఘా సమాచారం ఉందని నాకు తెలిసింది. అలాంటప్పుడు అక్కడ (పహల్గాంలో) తగినంత భద్రతా ఏర్పాట్లు ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్నా'' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.ఏదేమైనా పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌పై ఎటువంటి చర్య తీసుకున్నా ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతుగా నిలుస్తుందని మల్లికార్జున ఖర్గే మరోసారి స్పష్టం చేశారు. పార్టీలకు అతీతంగా దేశమే తొలి ప్రాధాన్యమన్నారు. రాజకీయ విభేదాలకంటే జాతీయ ఐక్యతే ముఖ్యమన్నారు. ఇక కేంద్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేసిన ఖర్గే.. ప్రభుత్వరంగ సంస్థలను మూసివేయడమే మోడీ విధానమని ఆరోపించారు. ఆదివాసీ నేతలను భయపెట్టే ధోరణిని అవలంబించకూడదని కేంద్రానికి సూచించారు.

## లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో నిత్య అఖండ హరినామ సంకీర్తన జరగాలి

### అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి శ్రీవిజయ శంకరస్వామి



**విశ్వంభర, హైదరాబాద్ :** యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో తిరుపతి తరహాలో నిత్య అఖండ హరినామ సంకీర్తన జరగాలని అన్నమయ్య క క్షేత్ర పీఠాధిపతి శ్రీ విజయ శంకర స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరా పార్కు ధర్నాచౌక్లో సంకీర్తన సంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరి అంటూ భక్తి కళా సమ్మేళనం అన్నమయ్య కళాక్షేత్రం మరియు హిందూస్ ఫర్ పూరాబిటీ అండ్ ఈవ్వలిటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమ్మేళనంకు ముఖ్య అతిధిగా హాజరై విజయ శంకరస్వామి మాట్లాడుతూ యాదగిరి లక్ష్మి నరసింహాస్వామి దేవాలయంలో హరినామ సంకీర్తనల నిర్వహణకు ప్రభుత్వం వెంటనే భజన స్పందాలకు అవకాశం ఇవ్వాలని కోరారు. వెంటనే దేవాదాయ శాఖ స్పందించి, నిత్య అఖండ్ర హరినామ సంకీర్తనను అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జైభారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాని యోధ విజయవిహారం రమణమూర్తి బిర్లా మందిర్ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసంహాచార్యులు, భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాస్, అన్నమయ్య కళాక్షేత్రం యాదగిరిగుట్ట కర్వీవర్ శిక గజేష్ యౌన స్వామి ఆశ్రమం శివస్వామి, గురుమాత రంగుల నారాయణము, విశిష్టాద్వైత సిద్ధాంత ప్రవర్తకులు, ఆధ్యాత్మిక ప్రవచనవేత్త దరూరి నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి బాలుడి దుర్మరణం



**విశ్వంభర, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త సేకరణ ట్రాక్టర్ చెత్త సేకరణ సమయంలో అతివేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్లు నడిపి తన ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడి పైకి ఎక్కించగా తలకు గాయాలయ్యాయి, గమనించిన తల్లిదండ్రులు, గ్రామస్తులు మహాదేవపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా అక్కడి వైద్యులు అప్పటికే బాలుడు మరణించినట్లు ధృవీకరించారు. బాలుని తండ్రి జనగామ శ్రావణ్ తన కుమారుడు మృతికి కారణమైన గ్రామ పంచాయతీ చెత్త సేకరణ ట్రాక్టర్ డ్రైవర్ కురుసం రామకృష్ణ పై మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు మహాదేవపూర్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# వచ్చే 50 ఏళ్ల అవసరాలకు తగినట్లుగా అలైన్‌మెంట్లు

- ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల పనుల ప్రక్రియ వేగవంతం చేయాలి
- శాటిలైట్ టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కులకు అనుగుణంగా ఉండాలి
- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



విశ్వంభర, హైదరాబాద్: వచ్చే 50 ఏళ్ల అవసరాలకు తగినట్లు ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, ఇతర రహదారుల నిర్మాణం, వాటికి సంబంధించి జంక్షన్లు, అనుసంధానత ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్ఆర్ఆర్ (సౌత్), రేడియల్ రోడ్లు, ఇతర రహదారుల నిర్మాణంపై తన నివాసంలో సీఎం మంగళవారం రాత్రి సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ (సౌత్)కు సంబంధించిన అలైన్‌మెంట్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి పలు మార్పులు సూచించారు. అటవీ ప్రాంతం, జల వనరులు, మండల కేంద్రాలు, గ్రామాల విషయంలో ముందుగానే లైడర్ సర్వే చేపట్టాలని ఆదేశించారు. అలైన్‌మెంట్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావివ్వద్దని హెచ్చరించారు. శాటిలైట్ టౌన్‌షిప్‌లు... పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుగుణంగా రేడియల్ రోడ్లకు రూపకల్పన చేయాలని సీఎం అన్నారు. ఓఆర్ ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు రేడియల్ రోడ్ల నిర్మాణం ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. హైదరాబాద్ నుంచి వెళ్లే జాతీయ, రాష్ట్ర రహదారులు ఆర్ఆర్ఆర్ వెలుపలికి వెళ్లే ప్రాంతంలో తగు రీతిలో ట్రంపెట్స్ నిర్మించాలని.. ఎటువంటి గందరగోళానికి తావులేకుండా, ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా దాటేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. హైదరాబాద్‌శ్రీశైలం జాతీయ రహదారిలో ఎలివేటెడ్ కారిడార్.. నూతన అలైన్‌మెంట్‌కు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా ఓఆర్ఆర్ నుంచి మంచిర్యాల వరకు నూతన రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్‌ను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఆ మార్గంలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను పరిశీలించాలన్నారు. ఈ నూతన రహదారులకు సంబంధించి జాతీయ రహదారుల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి, హెచ్ఎండీ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం అదనపు సీఈవో ఇ.వి.నరసింహారెడ్డి, ఎన్‌హెచ్ ప్రాంతీయ అధికారి శివశంకర్ పాల్గొన్నారు.

## అంజనీ కుమారికి కళా జాగృతి ధార్మిక సేవారత్న పురస్కారం



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, తెలంగాణ జాగృతి సమితి సమయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ నృత్య ప్రదర్శన లో అంజనీ కుమారికి కళా జాగృతి ధార్మిక సేవ రత్న పురస్కారం బహుకరించడం జరిగినది.రాష్ట్ర తెలంగాణ సాంస్కృతిక శాఖ వారు బిల్లా ప్లాంటోరియంలోని భాస్కర్ ఆడిటోరియం, నందు ఇంటర్నేషనల్ నృత్య ప్రదర్శనజరిగినది. ఈ కార్యక్రమంలో కూచిపూడి , భరతనాట్యం మరియు కథక్, అన్నమయ్య కీర్తనలతో కార్యక్రమం ఎంతో రంగా రంగా వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం తెలంగాణ జాగృతి సమితి ఫౌండర్ పద్మా వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది... ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా అవార్డు గ్రహీతగా పాల్గొన్న అంజనీ కుమారి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగినది,.... ప్రస్తుత కాలము చాలా గడ్డు పరిస్థితుల్లో నడుస్తుంది భారతదేశము భిన్న మతాలు భిన్న సంప్రదాయాలు భిన్న సాంస్కృతిలో కలిగిన దేశమైన అనేక రకాలుగా మనం అనుకున్న దానిలో వెనకబడి పోతున్నాము అయినా కళా జాగృతి సమితి ఫౌండర్ చైర్పర్సన్ అయినా పద్మ వెంకటేష్ ఇలాంటి కార్యక్రమాలు చేయడంలో స్త్రీలను ప్రోత్సహిస్తూ మరియు మనకున్న కళలలో కూచిపూడి భరతనాట్యం కథకు కళలను ప్రోత్సహిస్తున్నారు ,అలాగే తాను చదువుకున్న మెదక్ జిల్లాలో ఉన్న జిల్లా పరిషత్ మరియు కస్తూరిబా, సోషల్ వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్ విద్యాలయాలలో విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ మరియు ఎగ్జామినేషన్ మెటీరియల్ తన వంతుగా ఇస్తూ అన్నదాన కార్యక్రమాలు చేస్తూ గుప్తదాతగా ముందుకి సాగుతున్నారు , అతను ఒక మోడ్రన్ డిజైనర్ వృత్తిపరంగా అతను మల్టీమీడియా లో గ్రాఫిక్స్ డిజైనర్ గా కొనసాగుతూ తనకు వచ్చిన దానిలో కొంత తన చదువుకున్న జిల్లాలో ఉన్న విద్యాలయాలకు కొంత సహాయం చేస్తూ విద్యార్థులకు విద్యాలయాలకు వారిది మరియు గుప్తదాతగా ముందుకు సాగుతున్నారు, స్వామి సచ్చిదానంద ఆశీస్సులు మరియు శ్రీ రత్నాకర్ శర్మ ఆశీస్సులతో, మరియు రసమయి అధినేత రాము గారి సహాయ సహకారాలతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ సంవత్సరంలో రెండు మూడు ఇలాంటి కార్యక్రమాల్ని మన ముందుకి తీసుకొస్తున్నారు మరి ఈరోజు ఈ కార్యక్రమంలో ఎంతోమంది మేధావులు, నాట్య శిష్యులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు ఇలాంటి కార్యక్రమాలు నేటి సమాజానికి చాలా అవసరం, పొరుగు దేశాలు తుపాకులతో విన్యాసాలు చేస్తూ మనలను చాలా ఇబ్బందికి గురి చేస్తున్నారు, అతి చిన్న వయసులో ఉన్న పిల్లలు మారక ద్రవ్యాలు వైపు హింస వైపు చూస్తూ ఉంటే, మరి మన భారతదేశంలో ఉన్న (యువత )మనము చాలా సంతోషంగా ఒక కుటుంబ పండగ ఇలాంటి కార్యక్రమాలు చేసుకుంటూ పొరుగు దేశాలకు ఒక ఆదర్శ దేశముగా మనము మన భారతదేశాన్ని ప్రపంచ పటంలో చూస్తున్నాము, కుటుంబము తో కలిసి ఈరోజు సాంప్రదాయమైన సినిమాని చూడలేకపోతున్నాము కానీ ఈరోజు ఇలా కుటుంబ సభ్యులతో మేధావులతో కళాపోషకులతో కళాకారులతో కలిసి సంక్రాంతి ,ఉగాది లాంటి సందర్భాలను గుర్తు చేసుకుంటూ ఈ క్షణాలను సంతోష్ కరమైన వాతావరణంలో ఎంజాయ్ చేస్తున్నాము, చాలా రోజుల తర్వాత ఇలాంటి వాతావరణము ఈ భాస్కర్ ఆటోరియం లో చూస్తున్నాను, పిల్లలకు ఇలాంటి కళలను పట్ల మక్కువ ఏర్పడేటట్టు ప్రేరేపిస్తున్న తల్లి దండ్రులకు మరియు కళలను ప్రోత్సహిస్తూ పిల్లలను భవిష్యత్తుకు ఉన్నతమైన మార్గాన్ని వేస్తున్న గురువులకు హృదయపూర్వక నమస్కారములు శుభాకాంక్షలు అని అంజనీ కుమారి అన్నారు. మరియొక ముఖ్యఅతిథి రసమయి అధినేత కళాబంధువు శ్రీ రాము మాట్లాడుతూ నేటి సమాజానికి ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు చాలా అవసరము పిల్లలను ప్రేరేపించడం ఇలాంటి కార్యక్రమాలు ద్వారానే సాధ్యం, పద్మా వెంకటేష్ మరియు రాష్ట్ర తెలంగాణ సాంస్కృతిక శాఖ వారు కలిసి ఇలాంటి కార్యక్రమాల్ని నిర్వహించడం, నేటి యువతకు శుభ సూచకము, పద్మా వెంకటేష్ రత్నాకర్ శర్మ గారు కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉండేవారు, రత్నాకర్ శర్మగారు మన ముందు లేకపోయినా కళలపై ఉన్న మ క్కవ ,వెంకటేష్ ద్వారా మనము చూస్తున్నాము, కళలను ప్రోత్సహిస్తూ వెంకటేష్ కళాబంధువుగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు, సభ అధ్యక్షత వహించిన ఘర్షణ్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు ఇలాంటి కళలలో నైపుణ్యత పెంపొందించుకుంటూ, అటు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు, మరియొక ముఖ్య అతిధి దరువు అంజన్న తన గాత్రంతో ఆలపించి సభను ఉత్సాహ పరిచినారు, ఈ కార్యక్రమంలో సేవారంగంలో శ్రీమతి అంజనీకుమారికి మరియు కళా రంగంలో శ్రీమతి కృష్ణకుమారి గారికి, రాజకీయ రంగంలో దరువు అంజన్నకు జాతీయ పురస్కారాలు ఇవ్వడం జరిగినది ,అలాగే నృత్య ప్రదర్శన లో కాంపిటీషన్స్ గెలుపొందిన వారికి మరియు నాట్య గురులకు ఘనంగా సన్మానించడం జరిగినది , ఈ కార్యక్రమంలో కార్యక్రమం బిల్లాప్లాంటోరియం భాస్కర్ ఆడిటోరియంలో ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమం లో ఆత్మీయ అతిథులుగా శ్రీమతి వెళ్ళమంచి ధనలక్ష్మి, సూర్య మీనాక్షి, ప్రతిపాక రేవతి, చింతలపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిగా రేవంత్ అనర్హుడు

### - మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**విశ్వంభర, సూర్యాపేట :** ముఖ్యమంత్రిగా రేవంత్ అనర్హుడని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఖజానా దివాలా తీసిందన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రిగా రేవంత్ అనర్హుడని, రాష్ట్ర ప్రతిష్ఠను దిగజార్చి మొసలి కన్నీరు కారుస్తున్నాడని, పాలన చేతకాని రేవంత్ వెంటనే రాజీనామా చేయాలని అన్నారు. రాష్ట్రంగా ఏర్పడప్పుడే తెలంగాణ అప్పులతో మొదలైందని, అయినా పదేండ్లు కేసీఆర్ చేసిన అభివృద్ధి పాలన చూడలేదా.. ఆదాయ వ్యాయాల్లో కెసిఆర్ కు, రేవంత్ కు చాలా వెత్యాసం వుందన్నారు. రేవంత్ మాట్లాడిన ప్రతి మాట అబద్దం, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని పట్టే కెసిఆర్ హామీలిచ్చాడని, పదేండ్ల పాలనలో రాష్ట్రాన్ని యావత్ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాడని చెప్పుకొచ్చారు. రేవంత్ అడ్డగోలు హామీలిచ్చి అమలు చేతకాక ఇప్పుడు చేతులెత్తేస్తుండు, దివాళాకోరు తనంతో దిగజారుడు వ్యాఖ్యలు, తెలంగాణ ప్రజల సొమ్ముతో సీఎం, మంత్రులు వృధా ఖర్చులు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసి.. గాలిమోటర్లో తిరిగి.. అప్పులు పుడతలేవనడం విడ్డురమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలు మర్చిపోయిందని, వాళ్ల జల్సాలకే ఖర్చులెక్కువైనాయని సీఎం హోదాలో వుండి ఇలాంటి వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. మొదటి నుండి బీఆర్ఎస్ చెప్పున్న మాటలు నేడు నిజమని తెలిపోయాయని గుర్తు చేశారు. ఓనమాలు రాని వాడు పదో తరగతి చదివనట్లుంది రేవంత్ తీరు, తెలంగాణ ఆర్థిక పరిస్థితికి ఎటువంటి డోకా లేదన్నారు. అప్పులతో ఏర్పడిన తెలంగాణకు కేసీఆర్ రెండున్నర లక్షల కోట్ల ఆదాయం తెచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గి మంత్రుల ఆదాయం పెరగడంతోనే అసలు సమస్య వస్తుందని, మాఫియాలా రాష్ట్ర ఆదాయం లూటీ చేసి ఢిల్లీకి మూటలు మోస్తున్నారని మండిపడ్డారు. హామీలు ఎగ్గొట్టడం కోసమే రేవంత్ దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని, మాది వందేళ్ళ చరిత్ర , అపార పరిపాలనా అనుభవం ఉందని కోసిన కోతలు ఏమయ్యాయని మండిపడ్డారు. రేవంత్ లా కేసీఆర్ బాధ్యమతా రాహిత్యమైన హామీలియ్యలేదని, ఆదాయ వ్యయాలు తెలుసు కాబట్టే కేసీఆర్ రేవంత్ లా ఎక్కువిస్తామని చెప్పలేదు అన్నారు. లూటీలు కప్పిపుచ్చుకునేందుకే రేవంత్ మాటలు, అప్పే అవసరంలేదన్న రేవంత్ ఇప్పుడు ఎందుకు కాళ్ళరిగేలా తిరుగుతున్నాడని ప్రశ్నించారు. తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



శ్రీచక్ర మ్యూజిక్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో అన్నమయ్య శబ్ద తరంగావళి శీర్షికన నాట్య సంబరాలు రవీంద్ర భారతి లో ఘనంగా జరిగాయి. డాక్టర్ పాలంశెట్టి సురేష్ ,పి. మీనాక్షి శ్రీనివాస్ అతిధులుగా హాజరయ్యారు.

- విశ్వంభర, హైదరాబాద్

## మిస్ వరల్డ్ పోటీ అతిథులకు సాంప్రదాయబద్దంగా స్వాగతం పలకాలి

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా విమానాశ్రయాన్ని తీర్చిదిద్దాలి
- శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగత ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు




**విశ్వంభర, హైదరాబాద్ :** మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు విమానాశ్రయం లో తెలంగాణ సాంప్రదాయ పద్ధతిలో ఆహ్వానం పలకాలని, ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి జూపల్లి కృష్ణారావు శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని సందర్శించి, స్వాగత సత్కారాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. మిస్ వరల్డ్ వేడుకలకు వచ్చే సుందరీమణులు, ప్రతినిధులు, ఇతర అతిథులకు స్వాగత ఏర్పాట్లను మంత్రి జూపల్లి స్వయంగా పర్యవేక్షించారు. జీఎంఆర్ ప్యాసెంజర్ ఎక్స్పీరియన్స్ , పర్యాటక శాఖ, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్, సీఐఎస్ఎఫ్ అధికారులతో సమీక్షించారు. విమానాశ్రయాన్ని మరింత అందంగా ముస్తాబు చేయాలని, పూలు, మామిడి, అరటి తోరణాలతో సుందరంగా అలంకరించాలని సూచించారు. ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ క్లియరెన్స్ ను త్వరగా పూర్తి చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్వాగత బృందాల సంఖ్యను పెంచాలని చెప్పారు. అడుగడుగునా తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా తీర్చిదిద్దాలని తెలిపారు. అదే సమయంలో ఎయిర్పోర్ట్ కు విచ్చేసిన మిస్ ఇండియా నందిని గుప్తా, మిస్ మెక్సికో మార్లే లీల్ సర్వాంతేస్ తో భేటీ అయ్యారు. తెలంగాణలోని వారసత్వ, చారిత్రక కట్టడాలను సందర్శించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## ఐఏఎస్ అధికారుల కమిటీ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసిన టీజీఈజేఏసీ



**విశ్వంభర, హైదరాబాద్ :** రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్ అధికారుల కమిటీని నియమించడం పట్ల తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి. లచ్చిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కమిటీ ఏర్పాటుకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ పెద్దలకు ఈ సందర్భంగా లచ్చిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగుల సమస్యల ను పరిష్కరించే లక్ష్యంతో ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయడం ఉద్యోగ లోకానికి శుభ పరిణామానంగా లచ్చిరెడ్డి తెలిపారు.నాంపల్లి సిసిఎల్ఎ కార్యాలయం ప్రాంగణంలోని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అధ్యక్షతన జేఏసీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు, ఉద్యోగులకు చెందాల్సిన హక్కుల గురించి డిపార్ట్మెంట్ల వారీగా సుదీర్ఘంగా చర్చించారు. జేఏసీ సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలోనే పరిష్కరించుకోవాలని తీర్మానం చేశారు. అనంతరం ఐఏఎస్ అధికారుల కమిటీ చైర్మన్ నవీన్ మిట్టల్ ను జేఏసీ నేతలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం ఐఏఎస్ అధికారుల కమిటీ చైర్మన్ నవీన్ మిత్తల్, సభ్యులు లోకేష్ కుమార్, కృష్ణ భాస్కర్ తో భేటీ కానున్నట్టు గా ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు.ఉద్యోగ సంఘాలతో కమిటీ చర్చించి సమస్యల పరిష్కారం వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని కమిటీకి ప్రభుత్వం ఆదేశించడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు.కార్యక్రమంలో జేఏసీ నాయకులు కె.రామకృష్ణ, డా.నిర్మల, ఎస్. రాములు, బాణాల రాంరెడ్డి, రమేష్ పాక, హన్మంత రావు, సీపీఎస్ దర్శన్ గౌడ్, సాల్మన్ నాయక్, శశిధర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, రవికుమార్, చంద్రశేఖర్ గౌడ్, హరి కిషన్, వెంకట్, గోపాల్, హబీబ్ మస్తాన్, లక్ష్మయ్య పులి, హేమలత, సుగంధిని, తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగుల, పెన్షనర్లపై, ఉద్యోగ సంఘాల నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు, భవిష్యత్తు కార్యాచరణకై మంగళవారం భేటీ అయిన రాష్ట్ర తెలంగాణ ఎన్జీవోల, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్ రావు, రాష్ట్ర టీఎన్జీవోల ప్రధాన కార్యదర్శి హమీద్, రాష్ట్ర టీసీఎన్జీవో, మాజీ మెదక్ జిల్లా టీఎన్జీవోల అధ్యక్షులు మేడిశెట్టి శ్యామ్ రావు, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ రెడ్డి, రాష్ట్ర మార్కెటింగ్ శాఖ ఉద్యోగుల అధ్యక్షులు బాలమల్లు.